# తెలుగు వ్యాకరణం

## భాషా భాగములు

❖ భాషకు ప్రాణం భావ ప్రసరణ . ఈ భావ ప్రసరణ ఒకరి నుండి మరొకరికి చేరాలి . ఇలా చేరడానికి కొన్ని పదాలు వాక్యాలు అవసరం. ఇలా వాక్యం లోని ఉపయోగాన్ని బట్టి భాషకు ఐదు ప్రధాన భాగాలుగా విభజించారు.

అవి :- 1. నామవాచకం 2. సర్వనామం 3. విశేషణం 4. క్రియ 5. అవ్యయము

**1. నామవాచకం :** నామము అనగా పేరు.ఒక వ్యక్తిని గాని, వస్తువుని గాని ,గుణమును గాని, జాతిని గాని తెలుపును.

ఉదా :- ధర్మరాజు , హైదరాబాద్ , బంతిపువ్వు , ఆవు మొ|| నవి .

**2. సర్వనామము :** నామ వాచకాలకు బదులుగా వాడే వాటిని " సర్వనామాలు " అంటారు. "సర్వ" అనగా సమస్తము.

ఉదా :- అది, ఇది, అతడు , ఆమె ,అన్ని ,కొన్ని మొ|| నవి.

**3. విశేషణం :** నామవాచకము మరియు సర్వనామముల యొక్క గుణమును తెలియజేయునది .

ఉదా :- మంచి , చెడు , లావు , పొట్టి , పొడుగు , ఎత్తు మొ|| నవి.

**4. క్రియ :** పనులను, స్థితిగతులను తెలియజేయునది .

ఉదా :- రాస్తున్నాడు , వెళ్తున్నాడు , పాడుతున్నాడు మొ|| నవి.

**5. అవ్యయము :** వ్యయము అనగా నశించేది, అవయము అనగా నశించనిది .

☞ లింగ, వచన, విభక్తుల ప్రసక్తిగాని, వచన ఆకాంక్ష లేని వాటిని అవ్యయములు అంటారు .

ఉదా :- అక్కడ, ఇక్కడ, ఆహా , భళా మొ|| నవి.

## సంధులు

☞ వ్యాకరణ భాషలో రెండు స్వరాల కలయికను **సంధి** అంటారు .

☞ రెండు అచ్చుల మధ్య జరిగే మార్పును **సంధి కార్యం** అంటారు.

☞ సంధి జరిగే మొదటి పదం చివరి అక్షరం లోని అచ్చును '**పూర్వ పదం**' అంటారు .

☞ సంధి జరిగే రెండవ పదం మొదటి అక్షరం లోని అచ్చును '**పర పదం**' అంటారు .

ఉదా :- రామ + అయ్యా: ' రామ' లోని 'మ' లో 'అ' పూర్వ పదం 'అయ్యా' లోని 'అ ' పర పదం

**అత్వ సంధి(అకార సంధి ):** అత్తునకు సంధి బహుళంగా వస్తుంది .

ఉదా :-1) మేనల్లుడు = మేన + అల్లుడు

2) రాకుంటే = రాక + ఉంటే

3) లేకేమి = లేక + ఏమి

4) పోవుటెట్లు = పోవుట + ఎట్లు

**ఇత్వ సంధి ( ఇకార సంధి):** ఏమ్యాదులకు ఇత్తునకు సంధి .

ఉదా :- 1) ఏమంటివి = ఏమి + అంటివి
2) వచ్చిరిపుడు = వచ్చిరి + ఇపుడు
3) పైకెత్తినారు = పైకి + ఎత్తినారు
4) మనిషన్నవాడు = మనిషి + అన్నవాడు

**ఉత్వ సంధి ( ఉకార సంధి ):** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి నిత్యంగా వస్తుంది .

ఉదా :- 1) రాముడతడు = రాముడు + అతడు
2) అతడెక్కడ = అతడు + ఎక్కడ
3) మనమున్నాము = మనము + ఉన్నాము
4) మనసైన = మనసు + ఐన

**యదగామ సంధి :** అంది లేని చోట అచ్చుల మద్య 'య్' వచ్చి చేరడాన్ని "యడాగమం" అంటారు .

ఉదా :- 1) మాయమ్మ = మా + అమ్మ
2) మాయిల్లు = మా + ఇల్లు
3) హరియతడు = హరి + అతడు

**ఆమ్రేడిత సంధి :** అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరచుగా వస్తుంది .

ఉదా :- 1) ఆహాహా = ఆహా + ఆహా
2) అరెరే = అరె + అరె
3) ఔరౌర = ఔర + ఔర
4) ఏమిటేమిటి = ఏమిటి + ఏమిటి

**గసడదవాదేశ సంధి :** ప్రథమ మీది పరుషాలకు గ, స ,డ , ద ,వ లు బహుళంగా వస్తాయి .

ఉదా :- 1) కొలువుసేసి = కొలువు + చేసి
2) పాలువోయక = ఆలు + పోయక
3) కూరగాయలు = కూర + కాయ
4) తల్లిదండ్రులు = తల్లి + తండ్రి

**త్రిక సంధి :** త్రికము మీది అసంయుక్త హల్లునకు దిత్వం బహుళంగా వస్తుంది .

ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు, అచ్చికమైన దీర్ఘానికి హ్రస్వం వస్తుంది.

ఉదా :- 1) ఇక్కాలము = ఈ + కాలము
2) ఎవ్వాడు = ఏ + వాడు
3) అక్కోమరుండు = ఆ + కొమరుండు
4) అచ్చోట = ఆ + చోట

ఆ , ఈ , ఏ లు త్రికంఅనబడుతాయి

**రుగాగమ సంధి :** పేదాది శబ్దాలకు 'ఆల' శబ్దం పరమైతే కర్మదారాయం లో రుగాగం వస్తుంది .

ఉదా :- 1) మనుమరాలు = మనుమా + ఆలు
2) పేదరాలు = పేద + ఆలు
3) ధీరురాలు = దీరు + ఆలు
4) బాలెంతరాలు = బాలెంత + ఆలు

**సవర్ణ దీర్ఘ సంధి:** అ, ఇ , ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైతే వాని దీర్ఘాలు ఏకాదేశంగా వస్తాయి .

ఉదా :- 1) రామానుజుడు = రామ + అనుజుడు 2 ) రామాలయం = రామ + ఆలయం

3) భానూఉదయం = భాను + ఉదయం 4) కవీంద్రుడు = కవి + ఇంద్రుడు

5 ) పితౄణం = పితృ +ఋణం 6) వధూపేతుడు = వధు + ఉపేతుడు

**గుణసంధి :** ఇ , ఉ , ఋ పరమైతే ఏ, ఓ , అర్ లు క్రమంగా ఏకాదేసంగా వస్తాయి .

ఉదా :- 1) రాజేంద్రుడు = రాజ + ఇంద్రుడు 2 ) పరోపకారం = పర + ఉపకారం

3) రాజర్షి = రాజ + ఋషి 4) మహోన్నతి = మహా + ఉన్నతి

**యణాదేశ సంధి:** ఇ , ఉ, ఋ లకు అసవర్ణ అచ్చులు పరమైతే య , వ ,ర లు వస్తాయి .

ఉదా :- 1) అత్యవసరం = అతి + అవసరం 2 ) ప్రత్యేకం = ప్రతి + ఏకం

3) అణ్వస్త్రం = అణు + అస్త్రం 4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం

5 ) పితౄణం = పితృ +ఋణం

**వృద్ధి సంధి :** అకారినికి ఏ , ఐ లు పరమైతే 'ఐ ' కారము , ఓ , ఔ లు పరమైతే 'ఔ' కారము వస్తాయి.

ఉదా :- 1) వసుధైక = వసుధ + ఏక 2 ) సమైక్యం = సమ + ఐక్యం

3) వనౌసది = వన + ఔసది 4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం

**అనునాసిక సంధి :** వర్గ ప్రతమాక్షరాలకు 'న' గాని , 'మ' గాని ప్రమైతే అనునాసికాలు.

ఉదా :- 1) వాఙ్మయం = వాక్ + మయం 2 ) జగన్నాథుడు = జగత్ + నాథుడు

3) అణ్వస్త్రం = అణు + అస్త్రం 4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం

5 ) తన్మయం = తత్ + మయం

## సమాసాలు

**సమాసం :**

వేరు వేరు అర్థాలు కల రెండు పదాలు కలిసి , ఏకంగా ఏర్పడితే దాన్ని 'సమాసం' అంటారు .

**దంద్వ సమాసం:**

రెండు కాని, అంతకంటే ఎక్కువ కాని నామవాచకాల మధ్య ఏర్పడే సమాసాన్ని 'దంద్వ సమాసం ' అంటారు.

ఉదా : - 1) అన్నదమ్ములు - అన్న, తమ్ముడు 2) తల్లిదడ్రులు – తల్లి, తండ్రి

3) మంచిచెడులు – మంచి, చెడు 4 ) కష్టసుఖాలు – కష్ట , సుఖము

**ద్విగు సామాసం :** సమాసంలో మొదటి పదంలో సంఖ్య గల సమాసాన్ని 'ద్విగు' సమాసం అంటారు.

ఉదా : - 1) నవరసాలు - నవ సంఖ్య గల రసాలు

2) రెండుజడలు – రెండు సంఖ్య గల జడలు

3) నాలుగు వేదాలు – సంఖ్య గల వేదాలు

**తత్పురుష సమాసం :** విభక్తి ప్రత్యాలు విగ్రహ వాక్యంలో ఉపయోగించే సమాసాలు ' తత్పురుష సమాసాలు

## విభక్తులు

➢ ఒక వాక్యం లోని వేరు వేరు పదాలకు అన్వయం కలిగించు పదాలను " విభక్తులు" అంటారు

| విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|
| ప్రథమా విభక్తి | డు - ము - వు - లు |
| ద్వితీయ విభక్తి | నిన్ - నన్ - లన్ - కూర్చి - గురించి |
| తృతీయ విభక్తి | చేతన్ - చెన్ - తోడన్ - తోన్ |
| చతుర్థి విభక్తి | కొరకున్ - కై |
| పంచమ విభక్తి | వలనన్ – కంటెన్ – పట్టి |
| షష్ఠివిభక్తి | యొక్క – లోన్ – లోపలన్ |
| సప్తమి విభక్తి | అందున్ – నన్ |
| సంబోధన ప్రథమా విభక్తి | ఓరి – ఓయి – ఓసి |
| | |

| సమాస పదం | విగ్రహ వాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| మద్యాహ్నము | అన్నము యొక్క మద్య | ప్రథమా తత్పురుష |
| జటాధారి | జడలను ధరించినవాడు | ద్వితీయ తత్పురుష |
| రాజ పూజితుడు | రాజు చే పూజితుడు | తృతీయ తత్పురుష |
| వంట కట్టెలు | వంట కొరకు కట్టెలు | చతుర్థి తత్పురుష |
| అగ్ని భయం | అగ్ని వల్ల భయం | పంచమ తత్పురుష |
| భుజభలం | భుజాల యొక్క భలం | షష్ఠి తత్పురుష |
| పుర జనులు | పురమునందు జనులు | సప్తమి తత్పురుష |

**విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం :** విశేషణం పూర్వపదంగా (మొదటి) ఉండే సమాసం .

ఉదా : - తెల్ల గుర్రం – తెల్లదైన గుర్రం, ఇష్టార్థములు – ఇష్టమైన అర్థములు

**సంభావన పూర్వపద కర్మధారయ సమాసం :** సమాసం లోని పూర్వపదం సంజ్ఞావాచాకంగా , ఉత్తరపదం జాతి వాచకంగా ఉంటుంది .

ఉదా :- కాశిక పట్టణం – కాశిక అను పేరు గల పట్టణం, తెలంగాణా రాష్ట్రము – తెలంగాణ అను పేరు గల రాష్ట్రం

**నైతత్పురుష సమాసం :** వ్యతిరేఖ పదాన్ని ఇచ్చే పదం .

ఉదా :- అసత్యం – సత్యం కానిది , నిరాదారం – ఆదారం కానిది , అనుచితం – ఉచితం కానుది .

## అలంకారాలు

**అలంకారం :** చెప్పదలచిన విషయాన్ని అందంగా మలిచేది.

**అంత్యాను ప్రాస అలంకారం:** ఒకే అక్షరం లేదా రెండు , మూడు అక్షరాలు వాక్యం చివర మాటి మాటికి వస్తే దాన్ని అంత్యాను ప్రాస అలంకారం అంటారు .

ఉదా : - భాగవతమున భక్తి – భారతమున యుక్తి – రామ కథయే రక్తి ఓ కూనలమ్మ .

**వృత్యానుప్రాస అలంకారం:** ఒకటి గాని అంతకంటే ఎక్కువ గాని హల్లులు పలుమార్లు వచ్చునట్లు చెబితే

**ఉదా :** - వీరు వొమ్మను వారు వారు వోగబెట్టు వారు

కా కి కోకిల కా దు క ద

**చేకానుప్రాస అలంకారం:** అర్ధ భేదం తో కూడిన హల్లుల జంట వెంట వెంటనే వస్తే చేక్కనుప్రాస అనబడుతుంది .

**ఉదా :** అ నాథ నాథ నంద నంద న నీకు వందనం

నీకు వంద వంద నాలు.

**లాటాను ప్రాస అలంకారం :** అర్థంలో భేధం లేకపోయినా , తాత్పర్యంలో భేదం ఉండేటట్లు , ఒక పదం రెండు సార్లు ప్రయోగించబడితే లాతానుప్రాస అనబడుతుంది.

ఉదా : - కమలాక్షునకు అర్పించు కరములు కరములు

**యమకం :** అచ్చులలో హల్లులలో మార్పు లేనట్టి అక్షరాల సమూహం అర్థ భేదంతో మళ్ళీ ప్రయోగిన్చినట్లయితే యమకం అనబడుతుంది.

ఉదా : - పురము నందు నంతిపురము

**ముక్త పద గ్రస్తం :** విడిచి పెట్టబడ్డ పద భాగాలను వ్యవదానం లేకుండా వెంటనే ప్రయోగించి చెబితే ముక్త ప్రదగ్రస్తం .

ఉదా :- సుదతీ సూదన మదనా
మదనా గ తురంగ పూర్ణ మణి మాయ సదనా
సదనా మయ గజ రాదనా .

**ఉపమాలంకారం :** ఉపమేయానికి ఉపమానం తో చక్కని పోలిక వర్ణించబడిన యెడల ఉపమాన అలంకారం అనబడుతుంది .

ఉదా : - 1) చేనేత కార్మికులు ఎలుకల్ల మాడి పోతున్నారు 2) నీ కీర్తి హంష లాగ ఆకాశ గంగలో మునుగుతుంది

**రూపకాలఀకారం :** ఉపమానానికి , ఉపమేయానికి భేదం లేనట్లు వర్ణించి చెబితే రూపకాలఀకారం అంటారు.

ఉదా : - 1) సంసార సాగరాన్ని తరించడం మిక్కిలి కష్టం 2) మానికి తేనె పలుకులు అందరికి ఇష్టమే

**ఉత్ప్రేక్ష అలంకారం :** ఉపమానానికి ఉన్న ధర్మాలు ఉపమేయంలో ఉండడం చేత , ఉపమేయాన్ని ఉపమానం గా ఊహించి చెబితే ఉత్ప్రేక్ష అలంకారం అంటారు.

**ఉదా :** 1) ఆ మేడలు ఆకాశాన్ని ముద్దడుతున్నాయా అన్నట్లు ఉన్నాయి
2) ఈ వెన్నెల పాలవెల్లి యా అన్నట్లుంది .

**అతి శయోక్తి అలంకారం :** ఒక వస్తువు గురించి కాని సందర్భాన్ని గురించి కాని ఉన్నదాని కంటే ఎక్కువ చేసి చెబితే అతి శయోక్తి అంటారు.

**ఉదా :** మా నగరం లోని మేడలు ఆకాశాన్ని అంటుతున్నాయి

**శ్లేషాలఀ కారం :** అనేకమైన అర్థాలు కల శబ్దాలను ఉపయోగించి చెబితే శ్లేష అనబడుతుంది

**ఉదా :** రాజు కువలయానందకరుడు
రాజు = ప్రభువు , చంద్రుడు కువలయం = భూమి , కలువ పూలు

**స్వభావోక్తి అలంకారం :** జాతి గుణం క్రియాదులలో ఉన్నది ఉన్నట్లు చెప్పడం

**ఉదా :** చెట్ల ఆకులు గాలికి కదులుతున్నాయి

# ఛందస్సు

- పద్య లక్షణాన్ని తెలిపే శాస్త్రాన్ని చందస్సాస్త్రం అంటారు .
- ఒక మాత్ర కాలం లో ఉచ్చరించబడేది లఘువు (I )
- రెండు మాత్రల కాలం లో ఉచ్చరించబడేది గురువు ( U )

I U U U I U I I
య మా తా రా జ భా న స

| | | | |
|---|---|---|---|
| య గణం | - IUU | జ గణం | IUI |
| మ గణం | - UUU | భ గణం | UII |
| త గణం | -UUI | న గణం | III |
| ర గణం | UIU | స గణం | IIU |

| పద్యం పేరు | గణాలు | యతి స్థానం | అక్షరాల సంఖ్య |
|---|---|---|---|
| ఉత్పల మాల | భ, ర, న, భ, భ, ర, వ | 10 | 20 |
| చంపక మాల | న, జ, భ, జ, జ, జ, ర | 11 | 21 |
| శార్దూలం | మ, స, జ, స, త, త, గ | 13 | 19 |
| మత్తేభం | స, భ, ర, న, మ, య, వ | 14 | 20 |

## వాక్యము- నిర్మాణము- రకాలు

వాక్యాలు మూడు రకాలు : 1) సామాన్య వాక్యము 2) సంశ్లిష్ట వాక్యము 3) సంయుక్త వాక్యము .

**సామాన్య వాక్యము :** క్రియ ఉన్నా లేకున్నా ఒకే ఒక్క భావాన్ని ప్రకటించే వాక్యాలను సామాన్య వాక్యాలు అంటారు

ఉదా : (i) సీత బజారుకు వెళ్ళింది . (ii) పాము కాటేసింది (iii) మురళి మంచి బాలుడు

**సంశ్లిష్ట వాక్యము:** ఒక సమాపక క్రియ , ఒకటి గాని అంతకన్నా ఎక్కువ గాని అసామాపక క్రియలు ఉంటే ఆ వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యము అంటారు .

ఉదా :- (i) రాము అన్నము తిని , పడుకున్నాడు (ii) సీత బజారుకు వెళ్లి , సరుకులు కొన్నది

**సంయుక్త వాక్యము:** సమ ప్రాధాన్యంకల వాక్యాలను కలపడం వల్ల ఏర్పడే వాక్యాంను సంయుక్త వాక్యము అంటారు.

ఉదా :- (i) అతడు నటుడు, రచయిత (ii) రాము మరియు సీత హైదరాబాద్ వెళ్లారు

## కర్తరి – కర్మణి వాక్యాలు

**కర్తరి వాక్యము :** ఒక వాక్యంలో కర్తకు ప్రాధాన్యం ఇచ్చి , కర్మకు ద్వితీయ విభక్తి (నిన్ , నున్ , లన్ , కూర్చి , గురించి ) చేరితే ఆ వాక్యాని కర్తరి వాక్యం అంటారు.

**కర్మణి వాక్యము :** ఒక వాక్యంలో క్రియకు ధాతువు చేరి,కర్మకు తృతీయవిభక్తి ( చేతన్ , చేన్ , తోన్ , తోడన్ ) చేరితే ఆ వాక్యాని కర్తరి వాక్యం అంటారు.

ఉదా :-

| కర్తరి వాక్యము | కర్మణి వాక్యము |
|---|---|
| ప్రజలు శాంతిని కోరుతున్నారు | ప్రజలచే శాంతి కోరబడుతుంది |
| మేం పెద్దలను గౌరవిస్తాము | మాచే పెద్దలు గౌరవించ బడతారు |
| రాజు రైలును నడిపాడు | రైలు రాజు చే నడపబడింది |
| భీముడు కొండలను పిండి చేసాడు | కొండలు భీముని చే పిండి చేయబడెను |
| నా మీద రాళ్ళు విసురుతారు | నా మీద రాళ్ళు విసరబడతాయి |

# ప్రత్యక్ష – పరోక్ష కథనాలు

**ప్రతక్ష కథనం :** ఒకరు చెప్పిన విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం . ఒకరు చెప్పిన విషయం " " చిహ్నాల మధ్య ఉండును .

ఉదా:- (i) " నేను రస జీవిని " అని చాసో అన్నాడు

(ii) అంబేత్కర్ " నేను ఎవరిని యాచించను " అని అన్నాడు

**పరోక్ష కథనం :** ఒకరు చెప్పిన విషయాన్ని మన మాటల్లో చెప్పడం . ఇందులో " " చిహ్నాలు ఉండవు .

ఉదా:- (i) తాను రస జీవినని చాసో అన్నాడు

(ii) అమ్బేత్కర్ తాను ఎవరినీ యాచించనని అన్నాడు

**గమనిక :** ప్రత్యక్ష కథనం నుండి పరోక్షం లోకి మార్చునప్పుడు జరుగు మార్పులు :

| ప్రత్యక్షం | పరోక్షం |
|---|---|
| నేను | తాను |
| ఆయన | అతను, వాడు |
| అది | ఇది |
| నాకు | తనకు |
| నా | తన |
| నన్ను | తనను |
| మేము | తాము |
| మాకు | తమకు |
| ఇది | అది |